# ప్రజాజ్యోతి ఆదిలాబాద్


మంచిర్యాల-కుమరం భీం-నిర్మల్

బుధవారం | 26 | ఫిబ్రవరి | 2025 | పేజీలు: 7


పల్లెటూరులో కానరాని

## ఉచిత ప్రయాణం

పట్టణాలకే పరిమితమా ప్రభుత్వ పథకం ?






ప్రజా సమస్యలపై

# ప్రత్యేక దృష్టి సారించాలి

**ప్రజావాణి దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కరించాలి**

**ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో నీటి ఎద్దడి నివారణకు చర్య లు తీసుకోవాలి**

**జిల్లా కలెక్టర్ రాజర్షి షా**



**ఆదిలాబాద్ బ్యూరో ఫిబ్రవరి 25, (ప్రజా జ్యోతి)** ప్రజలు ఎదుర్కొంటున్న సమ స్యల పై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని, ప్రజావాణి లో వచ్చే దరఖాస్తుల ను క్షు ణ్ణంగా పరిశీలించి పరి ష్కరించాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా ఆదేశించారు.మంగళవారం కలెక్టరేట్ నుండి వీడియో కా న్ఫరెన్స్ ద్వారా సంబంధిత జిల్లా, మండల అధికారులతో త్రాగునీరు, రైతు భరోసా, రేష న్ కార్డులు, పైలెట్ ప్రజావాణి, తదితర అంశాల పై జిల్లా కలెక్ట ర్ రాజర్షి షా అదనపు కలెక్టర్ శ్యామలాదేవి తో కలసి సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా ఇందిరమ్మ ఇండ్లు, పైలట్ ప్రజా వాణి ప్రాజెక్ట్, తాగునీరు, ఎల్ ఆర్ ఎస్, రేషన్ కార్డ్ వెరిఫికేష న్, రైతు భరోసా, మిగిలి పో యిన కుటుంబాల ఈఈపిసి సర్వే , తదితర అంశాల పై అ న్ని మండలాలమండల ప్రత్యేక అధికారులు, సబ్ కలెక్టర్ ఉ ట్నూర్, జడ్పీ సీఈవో, డిఆర్ డిఓ, డి పిఓ, డి ఎల్ పిఓ, డిసి ఎస్ ఓ, జెడిఎ, పిడి హౌసింగ్, డిఈ లు, ఏఈలు హౌసింగ్, ఈ ఈ , డిఈ లు , ఆర్ డబ్లు ఎస్ ఈ ఈ, డి ఈ లు , ఏఈ లు, పంచాయతీ రాజ్ అధికా రులు , గిరిజన సంక్షేమ శాఖ అధికారులు,తహశీల్దార్లు, ఎం ఏ ఓ లు, ఏపిఎం లు, నీటిపా రుదల శాఖ అధికారులు, పిపిఎస్ కె ఆపరేటర్లు, ఐఎఫ్ సి సి సెంటర్ ఆపరేటర్లు, ఎల్ ఆర్ ఎస్ తనిఖీ బృందం (రెవె న్యూ, నీటిపారుదల, పంచా యతీ), కిసాన్ మిత్ర బృందం , మండలాల అధికారులను ప లు అంశాల పై అడిగి తెలు సు కున్నారు.త్రాగు నీటి ఎద్దడి పై ..మిగతా 2లో



పట్టభద్రులు కాంగ్రెస్‌కే అభ్యర్థికే

# పట్టం కట్టాలి

**ఇచ్చిన హామీలు ఒక్కోటిగా అమలు**

**మాజీ మంత్రి వేణుగోపాలచారి**

**కాంగ్రెస్ పార్టీ ఆదిలాబాద్ అ సెంబ్లీ ఇన్‌చార్జి కంది శ్రీనివాస రెడ్డి**

**ఆదిలాబాద్ బ్యూరో ఫిబ్రవరి 25, (ప్రజా జ్యోతి)** కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత పేదల సంక్షే మం, అభివృద్ధే లక్ష్యంగా అనే క కార్యక్రమాలు చేపట్టిందని, నిరుద్యోగులకు 54 వేల ఉద్యో గాలిచ్చిందని, పట్టభద్రులు ఆ లోచన చేసి కాంగ్రెస్ పార్టీకే జై కొట్టాలని మాజీ కేంద్ర మంత్రి వేణుగోపాలచారి, ఆదిలాబాద్ కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఇన్‌చార్జి కంది శ్రీనివాసరెడ్డి పిలుపు ని చ్చారు. ఆదిలాబాద్ పట్టణం లోని లోని ఓ ప్రయివేటు ఫంక్ష న్ హాలులో ఏర్పాటు చేసిన పట్టభద్రుల ఆత్మీయ సమ్మేళ నానికి ఆయన ముఖ్యఅతిథు లుగా హాజరయ్యారు. ఈ సం దర్భంగా మాజీ కేంద్ర మంత్రి వేణుగోపాలచారి మాట్లాడు తూ 33 ఏళ్లు గా విద్యాసంస్థ లు నడుపుతున్న మంచి వి ద్యావేత్త నరేందర్‌రెడ్డికి పీఆర్టీ యు మద్దతిస్తున్నందుకు ..మిగతా 2లో

# కాంగ్రెస్‌తోనే సామాజిక న్యాయం

**ఎస్సీ వర్గీకరణ విజయోత్సవ సభలో ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్**

ఆదిలాబాద్ బ్యూరో ఫిబ్రవరి 25, (ప్రజా జ్యోతి) సబ్బండ వర్గాలకు సమ న్యా యాన్ని చేకూర్చేందుకు కాంగ్రెస్ పార్టీ నిరంతరం కృషి చేస్తోంద ని ఖానాపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు ప టేల్ పేర్కొన్నారు. మంగళవా రం ఉట్నూరు మండల కేంద్రం లోని తిరుమల ఫంక్షన్ హాల్లో కాంగ్రెస్ ఎస్సీ సెల్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఎస్సీ వర్గీకరణ విజయోత్సవ సభలో రాష్ట్ర ఎ స్సీ కార్పొరేషన్ చైర్మన్ నాగ రిగారి ప్రితంతో కలసి పాల్గొ న్నారు. ముందుగా మండల కేంద్రంలో భారత రాజ్యాంగ ని ర్మాత బి.ఆర్ అంబేద్కర్, లోక్ సాహిర్ ..మిగతా 3లో




జన్మదిన శుభాకాంక్షలు

నేడు పుట్టినరోజు జరుపుకుంటున్న
పి. లక్ష్మీకాంత్ గారికి హార్దిక
జన్మదిన శుభాకాంక్షలు




భార్య: కళ్యాణి
కొడుకు-కోడలు: విశ్వాంబర్- ప్రణీత
మనమరాలు అనన్య
కూతురు-అల్లుడు: స్వాతి సంతోష్
మనుమడు సందీప్ మనమరాలు సంహిత

# పట్టభద్రులు కాంగ్రెస్‌కే అభ్యర్థికే పట్టం కట్టాలి

**మొదటి పేజీ తరువాయి...**

ప్రత్యే క ధన్యవాదాలు తెలియజేస్తు న్నామన్నారు. ఆదిలాబాద్ అ భివృద్ధికి ప్రత్యేక నిధులు అవ సరమని, కాంగ్రెస్ ప్రభుత్వం త ప్పక కేటాయిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఆర్మూర్ రైల్వే లైన్ కోసం కేంద్ర రైల్వే మంత్రి తో చర్చించడం జరిగిందని, ఇ రు ప్రభుత్వాలు 50శాతం చొ ప్పున నిధులతో ఈ ప్రాజెక్ట్ ముందుకు కదలనుందని తెలి పారు. ఎయిర్ పోర్ట్ కు ప్రణాళి కలు జరుగుతున్నాయని తెలి పారు. ఆల్ఫోర్స్ నరేందర్ రెడ్డి కి పట్టభద్రులందరు తమ మొ దటి ప్రాధాన్యతా ఓటు వేయా లని విజ్ఞప్తి చేశారు. కంది శ్రీని వాస రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ రుణం తీసుకునే సమ యం వచ్చిందని, ఎమ్మెల్సీ ఎ న్నికల్లో పార్టీ బలపర్చిన పట్ట భద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి వు ట్కూరి నరేందర్‌రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపిం చాలని కోరారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఇచ్చిన హా మీలన్నింటినీ ఒక్కోటిగా నెరవే రుస్తూ వస్తోందన్నారు. 15 వం దల కోట్లతో స్కిల్ యూనివర్సి టీ ఏర్పాటు చేయడంతోపాటు మహిళలకు ఉచిత బస్ ప్ర యాణం, రూ. 500 లకే గ్యాస్, రెండు వందల యూనిట్ల వరకు ఫ్రీ కరెంట్, కొత్త రేషన్ కార్డులు, భూమిలేని నిరుపేదలకు సాలీ నా 12 వేలు రైతు భరోసా సా యం, ఇలా ఎన్నో సంక్షేమ పథ కాలు అమలు చేసి ప్రజల మె ప్పు పొందుతోందన్నారు. అన్ని వర్గాల గురించి ఆలోచించే ఏకై క ప్రభుత్వం కాంగ్రెస్ అన్నారు. అలాగే ఎస్సీ వర్గీకరణకు మం చి పరిష్కారం చూపిందన్నారు. గ్రాడ్యుయేట్‌లందరూ ఆలోచన చేయాలన్నారు. నరేందర్‌రెడ్డి విజయం కోసం పార్టీ ప్రతీ కా ర్యకర్త కృషి చేయాలన్నారు. పోలింగ్ ప్రారంభం నుండి ము గిసే వరకు కష్టపడి పనిచేసి పా ర్టీకి విజయం కట్టబెట్టాలని పి లుపునిచ్చారు. అనంతరం జిల్లా ఇంచార్జి మంత్రి సీతక్క తో ఫోన్ లో మాట్లాడించారు. పట్టభద్రుల సమస్యల పరి ష్కారం కోసం నరేందర్ రెడ్డికే మొదటి ప్రాధాన్యతా ఓటు వే సి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సభాధ్యక్షుడు జీవన్ రావు, కౌన్సిలర్ ఇమ్రా న్, నాయకులు మోర ఆశన్న, షకీల్, దేరా కృష్ణా రెడ్డి, అఖిల్ రెడ్డి, కొండూరి రవి, శ్రవణ్ నా యక్ పెద్ద సంఖ్యలో పట్ట భద్రులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నరేందర్ రెడ్డిని గెలిపించండి

**పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో బోరంచు శ్రీకాంత్ రెడ్డి**

**ఆదిలాబాద్ బ్యూరో ఫిబ్రవరి 25, (ప్రజా జ్యోతి)** ఉమ్మడి ఆదిలాబాద్, కరీంనగ ర్, నిజామాబాద్ , మెదక్ పట్ట భద్రుల నియోజకవర్గ ఎమ్మెల్సీ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి వూట్కూరి కి మ ద్దతుగా మంగళవారం మావల మండలంలోని మావల గ్రామం లో ఆదిలాబాద్ పట్టణంలోని 12వ వార్డు న్యూ హౌసింగ్ బో ర్డ్ కాలనీలో తెలంగాణ కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యద ర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి ఆధ్వ ర్యంలో ఎన్నికల ప్రచారం చేప ట్టారు. ఈ సందర్భంగా ఇంటిం టికీ తిరుగుతూ పట్టభద్రులను కలుసుకుని మొదటి ప్రాధాన్య త ఓటువేసి నరేందర్ రెడ్డి ని అత్యధిక మెజార్టీ తో గెలిపిం చాలని కోరారు. ఈ సందర్భం గా బో రంచు శ్రీకాంత్ రెడ్డి మా ట్లాడుతూ నరేందర్ రెడ్డి తన ఎన్నో విద్యాసంస్థల్లో వేలాది మందికి విద్యను అందించి వారి ఉన్నత స్థితికి బాటలు వేశారు అని అన్నారు. ఆయన గతంలో ప్రజల కోసం చేసిన సేవలను, భవిష్యత్తులో అమ లు చేయబోయే అభివృద్ధి కా ర్యక్రమాలను వివరించారు. అ యన అభ్యర్థిత్వం ప్రజా సంక్షే మానికి అనుకూలమని అన్నా రు. అలాగే, యువత హక్కుల పరిరక్షణ, అభివృద్ధి కార్యక్ర మాలకు పట్టం కట్టే నాయకు డిగా నరేందర్ రెడ్డి ని ప్రజలు ఆదరించాలని, తద్వారా పట్ట భద్రులకు ప్రభుత్వ పక్షాన అం డగా నిలిచే అవకాశం ఉంటుం దన్నారు. ఈ ప్రచార కార్యక్ర మంలో మావల మండలాధ్య క్షుడు ధర్మపురి చంద్రశేఖర్, మావల యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి నాగరాజు వేముల, వైస్ ఎంపీపీ అట్ల గో వర్ధన్ రెడ్డి, అడెల్లు, లక్ష్మన్న, దినేష్, హక్కిపలువురు స్థానిక నాయకులు, కార్యకర్తలు పా ల్గొన్నారు.

# ప్రజా సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించాలి

**మొదటి పేజీ తరువాయి...**

ప్రత్యేక శ్రద్ధ వహించి, గ్రామాల్లో నీటి సమస్యల పై ఎప్పటి క ప్పుడు రిపోర్ట్ సమర్పించాలని సంబంధిత అధికారులను ఆదే శించారు. వేసవిలో త్రాగునీటి ఎద్దడి తలెత్తకుండా ముంద స్తు సమ్మర్ యాక్షన్ ప్రణాళిక సిద్ధం చేయాలని ఆర్ డబ్లు ఎ స్ అధికారులను ఆదేశించా రు. ముఖ్యంగా ఎక్కడెక్కడ మరమత్తులు అవసరం ఉన్నాయో గుర్తించాలన్నారు. ఏ హ్యా బిటెశన్ లో నీటిని ట్యాంకర్ల తో సరఫరా చేస్తున్నారో ఆ వివరా లు కూడా నివేదిక రూపంలో ఇవ్వాలన్నారు. అలాగే త్రాగు నీటి సమస్యల పై ప్రత్యామ్నా య మార్గాల ను ఏర్పాటు, ప్ర తీ నెల ఒకటవ తేదీ నుండి 21వ తేది వరకు మున్సిపల్, గ్రామ పంచాయితీ లలో ట్యాం కర్ల లో క్లీనింగ్, ఫ్లషింగ్, బ్లీచిం గ్ పౌడర్ క్లోరినేషన్ వేయాలని సూచించారు. క్రిటికల్ హ్యాభిటే శన్ వివరాలు శాశ్వత పరిష్కా రం కొరకు నివేదిక సమర్పించా లని, ఆ నివేదికలను ప్రభుత్వా నికి సమర్పించడం జరుగుతుం దని అన్నారు.



### పైలెట్ ప్రజావాణి

అన్ని ఎంపిడిఓ కార్యాలయం లో ఫెసిలిటీస్ సెంటర్లను ఏర్పా టు చేయడం జరిగిందని, ప్రతి రోజూ దరఖాస్తులను స్వీకరిం చాలని, అర్జిదారులు కార్యాల యానికి వచ్చి దరఖాస్తులు స మర్పించే సమయం లో సిబ్బం ది అర్జి దారులను ఇబ్బంది పెట్టవద్దని సూచించారు. అలా గే పైలెట్ ప్రజావాణి ప్రజల్లో ఇం కా అవగాహన కలిగేందుకు స్వ యం సహాయక సంఘాల ద్వా రా అవగాహన కల్పించాలని తెలిపారు. వచ్చే నెల నుండి 5 నెలల వరకు పైలెట్ ప్రజా వాణి నిర్వహించడం జరుగు తుందని, గ్రీవెన్స్ రెడ్రెసల్ ఆఫీ సర్లు ప్రత్యేక చర్యలు చేపట్టా లని, వచ్చే పబ్లిక్ హియరింగ్ వారం లో 4 మండలాల్లో ఏ ర్పాటు చేయాలని, లాజిస్టిక్ ఆరెంజ్ మెంట్స్, ప్రిసైడింగ్, అ సిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారుల ను నియమించాలని, విజయ వంతంగా కొనసాగడానికి అన్ని ఏర్పాట్లు చేయాలన్నారు. ప్రతీ పాఠశాలలో యూనిఫాం అం దించుటకు ముందుగానే ప్రణా ళికలు సిద్ధం చేసుకోవాలని, యూనిఫాం స్టిచింగ్ కొరకు డి జైన్ చేసి ఇవ్వడం జరుగు తుం దని, మ్యాచింగ్, మ్యాచింగ్ గ్రూప్ చేసి ప్రతీ స్కూల్ కి వెళ్లి విద్యార్థుల మెజర్మెంట్ వారం లోగా తీసుకోవాలని , మార్చి మొదటి వారం లో క్లాత్ వస్తుం దని , అంతకుముందు మెజ ర్మెంట్, కుట్టు మిషన్ ల పని తీరు సిద్ధం చేసుకోవాలనీ ఆ న్నారు. ఏపిఎం లకు పలు సూ చనలు సలహాలు చేశారు. జ డ్పీ సీఈవో జితేందర్ రెడ్డి, హౌ సింగ్ పీడీ కె. భశవేశ్వర్ రావు, సం బంధిత జిల్లా అధికారులు, ఎం పిడిఓలు, ఎం పిఓ లు, తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలి





### జిల్లా కలెక్టర్ రాజర్షి షా

**ఆదిలాబాద్ బ్యూరో ఫిబ్రవరి 25, (ప్రజా జ్యోతి)** ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలు జిల్లాలో పకడ్బందీగా నిర్వహిం చాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరం లో జిల్లా కలెక్టర్ రాజర్షి షా అ దనపు కలెక్టర్ శ్యామలాదేవి తో కలసి సంబంధిత శాఖల అధికారులతో సమావేశమై పరీక్షల నిర్వహణ ఏర్పాట్ల పై సమీక్ష జరిపారు. ఈ సందర్భం గా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వచ్చే మార్చి 5 వ తేదీ నుండి 25 వ తేదీ వరకు నిర్వహించ నున్న ఇంటర్మీడియట్ పరీక్షలు ప్రతి రోజు ఉదయం 9.00 గం టల నుండి మధ్యాహ్నం 12. 0 0 గంటల వరకు జరుగు తా యని తెలిపారు. ఇంటర్ పరీ క్షలకు మొత్తం 18880 మంది విద్యార్థులు హాజరు కానుండ గా, 31 పరీక్షా కేంద్రాలను ఏ ర్పాటు చేయడం జరిగిందని అన్నారు. పరీక్షలను సజావుగా నిర్వహించేందుకు అవసరమై న అన్ని ఏర్పాట్లు పూర్తి చేయా లని, గ్రామీణ ప్రాంతాల నుండి వచ్చే విద్యార్థులకు పరీక్షల స మయాలకనుగుణంగా రవా ణా సదుపాయం అందుబాటు లో ఉండేలా బస్సులు నడిపిం చాలని ఆర్టీసీ అధికారులను ఆదేశించారు. పరీక్షలు జరిగే సమయంలో విద్యుత్ సరఫరా కు అంతరాయం ఏర్పడకుండా చూడాలని ట్రాన్స్ కో ఎస్. ఈ కి సూచించారు. నిర్ణీత సమ యానికి సకాలంలో ప్రశ్నపత్రా లు కేంద్రాలకు చేర్చాలన్నారు. పోస్టల్ అధికారులు ప్రశ్నా ప త్రాలను జాగ్రత్తగా తరలించాల ని, మెడికల్ క్యాంప్ ఏర్పాటు, పరీక్షా కేంద్రాల కు సెల్ ఫోన్ లు అనుమతిలేదని స్పష్టం చే శారు. సెల్ ఫోన్ లు, తదితర పరికరాలు పరీక్షా కేంద్రానికి అ నుమతిలేదని ముందుగానే విద్యార్థులకు తెలపాలని ఆ న్నారు. పరీక్షలు ప్రారంభం అ య్యే సమయానికి ముందే వి ద్యార్థులు తమకు కేటాయించ బడిన పరీక్షా కేంద్రాలకు చేరు కోవాలని, ఎలాంటి లోటుపాట్ల కు తావులేకుండా పరీక్షలను స జావుగా కొనసాగేలా సమన్వ యంతో పని చేయాలని అధి కారులకు సూచించారు. పరీక్ష కేంద్రాల పరిసర ప్రాంతాల్లోని జిరాక్స్ సెంటర్ లను మూసి వేయించాలని, 144 సెక్షన్ అ మలు చేయాలని, పోలీస్ బం దోబస్తు, తదితర ఏర్పాట్లు ప కడ్బందీగా చేయాలని సూచిం చారు. ప్రతి పరీక్షా కేంద్రం లో నూ తప్పనిసరిగా తాగునీటి వసతి అందుబాటులో ఉంచా లని, పరిశుభ్రమైన వాతావర ణం నెల కొనెలా చర్యలు తీసు కోవాలని సూచించారు. ఆశా వర్కర్లు, ఏ ఎన్ఎంలను ఎగ్జా మ్ సెంటర్ల లో నియమిస్తూ, ఫ స్ట్ ఎయిడ్ కిట్ అందుబాటు లో ఉంచాలని ఆదేశించారు. కాపీయింగ్ కు ఆస్కారం లేకుం డా సిట్టింగ్ స్క్వాడ్, ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలను కట్టు దిట్ట మైన పర్యవేక్షణ జరపాలని, ప్ర శాంత వాతావరణం లో సజా వుగా పరీక్షలు జరిగేలా ఆయా శాఖల అధికారులు సమన్వ యంతో పనిచేసి విజయవం తం చేయాలనీ అన్నారు. ఈ కార్యక్రమంలో సమీక్షా సమావే శంలో డీఎస్పీ జీవన్ రెడ్డి, డీఐ ఈఓ రవీందర్, జిల్లా విద్యాశా ఖ అధికారి ప్రణీత, పరీక్షల వి భాగం గణేశ్, ధన్ రాజ్, శ్రీని వాస్, వివిధ శాఖల అధికారు లు పాల్గొన్నారు.

# రిజర్వ్ బ్యాంక్ ఆధ్వర్యంలో ఆదిలాబాద్‌లో 2కె రన్

## పాల్గొన్న జిల్లా కలెక్టర్ రాజర్షి షా

**ఆదిలాబాద్ బ్యూరో ఫిబ్రవరి, 25, (ప్రజా జ్యోతి)** రిజర్వ్ బ్యాంక్ ఇండియా వారి ఆద్వర్యంలో ఆర్థిక, అక్షరాస్య త వారోత్సవాలలో భాగంగా మంగళవారం ఉదయం ఆది లాబాద్ జిల్లా కేంద్రంలోని ఇం దిరా ప్రియదర్శిని స్టేడియంలో 2 కె రన్ నిర్వహించారు. ఇందు లో జిల్లా కలెక్టర్ రాజర్షి షా పా ల్గొన్నారు. బ్యాంక్ ల ఆర్థిక అక్ష రాస్యత పై ప్రతి ఒక్కరు అవగా హాన కల్గి ఉండాలని ప్రత్యేకం గా మహిళలు, మహిళా యు వత బ్యాంక్ ల ఆర్థిక అక్షరా స్యత పై సంపూర్ణ అవగాహన కలిగి పోదుపుతో పాటు బ్యాం క్ ల ద్వారా అర్థిక స్వావలంభ నాన్ని పొంది తమ తమ కు టుంభ అర్థిక స్థితిగతులను మెరుగు పరుచు కోవాలని ఆ న్నారు. రిజర్వు బ్యాంక్ అఫ్ ఇండియా వారు ఆర్థిక అక్షరా స్యత వారోత్సవాలలో భాగం గా మంగళవారం ఇందిర ప్రియ దర్శిని స్టేడియం నుండి 500 వందల మంది మహిళలతో 2 కె రన్ ర్యాలీ ప్రారంభించారు. మహిళలు ఆర్థిక అభివృద్ధి






సాధించేల బ్యాంక్ రుణాలు అందించాలని సూచించారు. రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ఈ నెల 24 నుం చి 28 వరకు నిర్వహించే ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాలను విజయవంతం చేయాలని కో రుతూ, వారోత్సవాలను పుర స్కరించుకుని లీడ్ బ్యాంక్ ఆ ధ్వర్యంలో రూపొందించిన గోడ ప్రతులను సోమవారం ఆవిష్క రించడం జరిగిందన్నారు. ఆర్థి క అక్షరాస్యత కింద జిల్లాలో చే పట్టే కార్యక్రమాల గురించి అ న్ని వర్గాల ప్రజలకు అవగా హ న కల్పించాలన్నారు. ప్రధానం గా పొదుపు పై విద్యార్థులకు వ్యాసరచన పోటీలను ఏర్పా టు చేయాలని, అవగాహన ర్యాలీలు, వినియోగ దారుల తో ఆర్థిక అక్షరాస్యత సమావే శాలు నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎల్ డిఎం ఉత్పల్ కుమార్, టిజిబి రీజన ల్ మెనేజర్ ప్రభుదాస్, డి వై ఎ స్‌ఓ వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

# ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన

**మహిళా సంఘాలు క్రమం తప్పకుండా లోన్ డబ్బులను చెల్లించాలి**

**పుస్తక నిర్వహణపై అవగాహన ఉండాలి .. ప్రతి ఒక్కరికి జీవిత బీమా జీవితానికి ధీమా**

**కేంద్ర ప్రభుత్వ ఉపాధి యోజన పథకాలు మీకోసమే**

**ఓటిపిని ఎవరితో పంచుకోవద్దు .. బోథ్ తెలంగాణ గ్రామీణ బ్యాంక్ క్షేత్ర అధికారి ప్రతాప్**



**బోథ్, ఫిబ్రవరి 25 (ప్రజా జ్యోతి)** బోథ్ మండల కేంద్రంలోని మహిళ సమైక్య కార్యాలయంలో మంగళవారం మహిళ సంఘాలకు ఆర్థిక అక్షరాస్యత పై తెలంగాణ గ్రామీణ బ్యాంకు ఫీల్డ్ ఆఫీసర్ ప్రతాప్ అవగాహన కల్పించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్క మహిళా సంఘం పుస్తక నిర్వహణ ప్రభుత్వ పథకాలపై అవగాహనను కలిగి ఉండాలని తెలిపారు. ముఖ్యంగా సంఘాలు క్రమం తప్పకుండ లోన్ కిస్తులను సక్రమంగా చెల్లించాలని కోరారు. అలాగే జీవిత బీమా ను కలిగి ఉంటే జీవితానికి భద్రత భీమాను కల్పిస్తుందని తెలియజేశారు. ఓటిపిని ఎవరికి చెప్పవద్దని తెలిపారు. కేంద్ర ప్రభుత్వ ఉపాధి యోజన పథకాలన్నీ కూడా ఆర్థిక స్వయం సమృద్ధి సాధించడానికి ఉన్నాయని, చెప్పారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం మాధవ్, సీసీలు, సంజీవ్, విజయలక్ష్మి, సుభద్ర, శకుంతల, అకౌంటెంట్, సర్వేశ్వర్, ఆపరేటర్ అశోక్, జ్యోతి, వర్మ, వివోఏ లు, లక్ష్మి, విరంజన, సంగీత, రంజిత్, మహిళా సంఘాల సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.





# రిమ్స్ ఆసుపత్రిలో సదరం క్యాంప్ ఏర్పాట్లు పరిశీలించిన జిల్లా కలెక్టర్ రాజర్షి షా

**ఆదిలాబాద్ బ్యూరో ఫిబ్రవరి 25,( ప్రజా జ్యోతి)** అదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజ ర్షి షా మంగళవారం స్థానిక రి మ్స్ ఆసుపత్రిని ఆకస్మికంగా సందర్శించారు. రిమ్స్ ఆసుప త్రిని సందర్శించి సదరం క్యాం పు నూతన భవనం లో ఏర్పా టు చేసెందుకు ఏర్పాట్లు పరిశీ లించారు.ఈ సందర్భంగా ము ఖ్యంగా అంగవైకల్యం కలిగిన వారిని పరీక్షించడం జరుగు తుందని, ఇప్పటి వరకు కొన్ని రకాల వాటిని పరీక్షించడం జరి గిందనీ, భవిష్యత్తులో 21 రకా ల అంగవైకల్యం గల వారిని గు ర్తించే అవకాశం ఉందని, అం దులో ఆర్థో, ఈఎన్ టి, మాన సిక న్యూరోలజిస్ట్, తదితర వా టిని గుర్తించే అవకాశం ఉంద ని, ఇదివరకు స్లాట్ బుక్ నిర్వ హించడం జరిగిందనీ, ఇప్పు డు యూ డి ఐ డి అప్రూవల్ అయిన తరువాత ఎక్కువ మందికి సదరం క్యాంపులో ని ర్ధారణ చేసే అవకాశం ఉంటుం దని ఆన్నారు.అన్ని రకాల పరీ క్షలకు రిమ్స్ ఆసుపత్రిలో అను కూలంగా ఉందని తెలిపారు. ఈ సందర్భంగా కొత్త భవన నిర్మాణం పూర్తి అయిన తరు వాత ఇందులోనే సదరం క్యాం ప్ ఏర్పాటు చేయడం జరుగు తుందని ఆన్నారు. ఇందులో రిమ్స్ డైరెక్టర్ రాథోడ్ జై సింగ్, డి ఆర్ డి ఓ రవీందర్, ఏ సి డి పి ఓ మిల్కా, తదితరులు ఉ న్నారు.



# కాంగ్రెస్‌తోనే సామాజిక న్యాయం

మొదటి పేజీ తరువాయి...

అన్నాబావు సాఠె, మా జీ ఉప రాష్ట్రపతి బాబు జగజీ వన్ రాం విగ్రహాలకు పూలమా లలు వేసి నివాళులు అర్పిం చారు. అనంతరం డప్పు చ ప్పుల మధ్య సభ ప్రాంగణానికి చేరుకున్నారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ దేశం లో ఎక్కడ లేని విధంగా తెలం గాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సాహసోపేతమైన ఎస్సీ వర్గీకరణ నిర్ణయాన్ని తీసుకు న్నారని తెలిపారు. ప్రతి పక్షనే త రాహుల్ గాంధీ ఆదేశాల మే రకు రాష్ట్రంలో కుల గనున చే పట్టిన ఘనత కాంగ్రెస్ ప్రభు త్వానిదని అన్నారు.10 ఏళ్ళు అధికారంలో ఉన్న బీజేపీ, బిఆ ర్ ఎస్ పార్టీలు చేయలేని అభి వృద్ధిని 1 సంవత్సరంలో చేసి చూపెట్టారన్నారు. బీజేపీ,బి ఆ ర్ ఎస్ పార్టీలు సీఎం రేవంత్ రెడ్డిని బద్నామ్ చేస్తున్నాయ ని, దీన్ని తీవ్రంగా ఖండిస్తున్నా మన్నారు. కొందరు బీజేపీ క నుసన్నలో నడుచుకుంటూ బీ జే పీ పార్టీ వల్లే వర్గీకరణ సా ధ్యమైందని చెప్పుకోవడం సరై నది కాదని అన్నారు. దేశంలో మతాల, కులాల మధ్య చిచ్చు పెట్టి ప్రశాంతంగా ఉన్న భారతా వణిని అగ్ని గుండగా మార్చిం ది బీజేపీ పార్టీ కాదా అని ప్ర శ్నించారు. దళితులు, ఆదివా సిలపై దాడులు చేస్తున్న మత తత్వ బీజేపీ పార్టీకి వత్తాస్తూ పలకడం దేనికి సంకేతమని, రాబోయే రోజుల్లో దేశం ప్రమా దాన్ని ఎదురుకోబోతుందని, రా జ్యాంగమే మనకు రక్ష అని, ఆ రాజ్యాంగాన్ని రక్షించడానికి కాంగ్రెస్ పార్టీ ముందుండి పోరా టం చేస్తుందని అన్నారు. ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ కింద 12కోట్ల మంజూరు చేశామని తెలిపా రు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు,మహిళలు తదితరులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ పథకాలను సమర్థవంతంగా అమలు చేద్దాం

### జిల్లా కలెక్టర్ రాజర్షి షా

**ఆదిలాబాద్ బ్యూరో ఫిబ్రవరి 25, (ప్రజా జ్యోతి)** కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతి ష్టాత్మకంగా చేపడుతున్న ప్రభు త్వ పథకాలను జిల్లాలో గెజిటె డ్ అధికారుల సహకారంతో స మర్థవంతంగా అమలు చేద్దా మని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అన్నారు. మంగళవారం కలెక్ట ర్ క్యాంప్ ఆఫీస్ లోని తన ఛాంబర్ లో తెలంగాణ గెజిటె డ్ అధికారుల సంఘం, ఆది లాబాద్ జిల్లా శాఖ రూపొందిం చిన డైరీ ని కలెక్టర్ ఆవిష్కరిం చారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ గెజి టెడ్ అధికారుల సంఘం రూ పొందించిన డైరీలో వివిధ ప్ర భుత్వ శాఖలకు సంబంధించిన పథకాలతో పాటు సమాచారా న్ని పొందుపరచడం అందరికీ ఉపయోగకరంగా ఉంటుంద న్నారు. వివిధ శాఖలకు సం బంధించిన విస్తృత సమాచా రాన్ని పొందుపరిచి డైరీ ని రూ పొందించినందుకు గజిటెడ్ అ ధికారులు సంఘం నాయకు లను కలెక్టర్ ఈ సందర్భంగా అభినందించారు. డైరీ ని రూ పొందించేందుకు సహకారం అందించినందుకు సంఘం అధ్యక్షులు శివకుమార్ కలెక్టర్ కు పుష్పగుచ్ఛం అందించి, శా లువాతో సత్కరించి కృతజ్ఞ తలు తెలిపారు. ఈ కార్యక్ర మంలో అధ్యక్ష ప్రధాన కార్యద ర్శులు శివకుమార్, రామారా వు, సలహాదారులు రాజేంద్ర దేశ్పాండే, అసోసియేట్ అధ్య క్షులు ప్రవీణ్, ఉపాధ్యక్షులు రాజేషుడు, వామన్ రావు, ప్రదీప్ కుమార్, రజనీకాంత్ రెడ్డి, మహిళా ఉపాధ్యక్షురాలు అరుణ, కోశాధికారి శ్రీనివాస్, సంయుక్త కార్యదర్శులు అనిల్, నరేష్, వినూత్న, నిర్వహణ కా ర్యదర్శి మహేష్, ప్రచార కార్య దర్శి సంతోష్, కార్యాలయ కా ర్యదర్శి ధర్మేందర్, క్రీడల కార్య దర్శి శ్రీనివాస్ రెడ్డి, కార్యవర్గ సభ్యులు భగత్ రమేష్,చంద్రశేఖర్,నరేష్,సరోజ,మోహన్, జైపాల్ లు పాల్గొన్నారు.

## పోలీసుల ఆధ్వర్యంలో ముళ్ల పొదలు తొలగింపు

**కౌటాల ఫిబ్రవరి 25(ప్రజా జ్యోతి)** కొమరం భీం జిల్లా కౌటాల మండల కేంద్రం నుండి తాటిపల్లి గ్రామం వరకు రోడ్డు పక్కన ఉన్న పొదలను శ్రీ శివ సిద్ధి హనుమాన్ మందిర్ తాటిపల్లి (కుర్త )మహాశివరాత్రి జాతర వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా , రోడ్డు



ప్రమాదాలు కాకుండా ముందు జాగ్రత్తగా రోడ్డు పక్కన ఉన్న చెట్లను కౌటాల ఎస్ ఐ నాయిని మధుకర్ తొలగించడం జరిగింది. ఈ 5రోజులుగా జరిగే జాతర మహోత్సవం నకు వేల సంఖ్యలలో వాహనాలు వస్తుండటం తో ముందస్తుగానే ట్రాఫిక్ కి ఇబ్బందులు కాకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని %బా×% మధుకర్ తెలిపినారు. %బా×% మధుకర్ గారికి కృత్జతలు తాటిపల్లి కుర్తా ఆలయంలో జరిగే జాతర మహోత్సవం కార్యక్రమం నకు గత వారం రోజులుగా ప్రతి విషయం లో ను క్షుణ%శీ%గా పరిశీలించి , రవాణాసౌకర్యం గంగా స్నానాలు చేసే ప్రదేశము, అన్నదానం టెంట్లు, భక్తులకుమంచి సౌకర్యము నిమిత్యము అని ఏర్పాట్లను ప్రతి క్షణం పర్యవేక్షిస్తూ కమిటీ వారికి సూచనలు చేస్తున్నారు.

## ఇచ్చోడ ప్రభుత్వ జూనియర్ కళాశాల అధ్యాపకుడికి ఘనంగా సన్మానం

**ఇచ్చోడ రూరల్ ఫిబ్రవరి 25, (ప్రజా జ్యోతి)** ప్రభుత్వ జూనియర్ కళాశాల ఇచ్చోడ లో మంగళవారం ప్ర భుత్వ జూనియర్ కళాశాల రాజనీతి శాస్త్ర అధ్యాపకుడు డా. కొండ గోవర్ధన్ ను ఘనం గా సన్మానించారు. గోవర్ధన్ ఇ టీవల ఉస్మానియా యూని వ ర్సిటీ నుంచి రాజనీతి శాస్త్రం లో " పొలిటికల్ పార్టిసిపేషన్ అండ్ పొలిటికల్ అవేర్నెస్ ఆ ఫ్ గ్రాస్ రూట్స్ లెవెల్ లీడర్షిప్ ఇన్ అదిలాబాద్ డిస్ట్రిక్ట్" అనే అంశంపై పరిశోధన పూర్తి చేసి డాక్టరేట్ పట్టా పొందారు. ఇం దుకు గాను కళాశాల ప్రిన్సిపల్ బి.శంకర్ ఆధ్వర్యంలో అ ధ్యా పకులు, విద్యార్థులు శాలువా తో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ శంక ర్ మాట్లాడుతూ తమ కళాశా ల అధ్యాపకులు కొండ గోవర్ధ న్ దేశంలోనే ప్రతిష్టాత్మకమైన ఉస్మానియా యూనివర్సిటీ నుంచి డాక్టరేట్ పొందడం క ళా శాలకే గర్వకారణమని, రా జనీతి శాస్త్ర పరిశోధన విద్యా ర్థులకు మరింత ఉపయోగప డాలని ఆకాంక్షిస్తూ, ఇంకా ఉ న్నత స్థితికి చేరుకోవాలని కొని యాడారు.డా.కొండ గోవర్ధన్ మాట్లాడుతూ ఈ డాక్టరేట్ రా వడం నా జీవితంలో ఒక మైలు రాయి అని గ్రామీణ ప్రాంత నా యకత్వం మీద చేసిన నా పరి శోధన సమాజానికి మేలు చే స్తుందని, ఈ పరిజ్ఞానం ఉప యోగించుకొని



ముందుకు వె ళ్తానని చెప్పడం జరిగింది. మా ది అదిలాబాద్ జిల్లాలోని నెర డిగొండ మండలంలో గల మా రుమూల ప్రాంతం అయిన గు త్పలా గ్రామం చిన్నప్పటినుంచి నాకు చదువు అమ్మమ్మ ఊరు అయినా గిర్నూర్, కౌటా, బోథ్, నిర్మల్ లో ఇంటర్మీడియట్, డి గ్రీ చదివి ఆపై హైదరాబాదు లో ని ఉస్మానియా యూనివర్సిటీ లో పీజీ చేయడం జరిగిందని, ఇప్పుడు నా పరిశోధనకు డాక్ట రేట్ రావడం జీవితంలో మరు వలేని ఘట్టమని డాక్టర్ కొండ గోవర్ధన్ తెలిపారు.

## వీధి కుక్కల బెడద నుంచి ప్రజలకు రక్షణ కల్పించాలి

### కలెక్టర్ అభిలాష అభినవ్

**నిర్మల్ జిల్లా ప్రతినిధి,ఫిబ్రవరి25, (ప్రజాజ్యోతి.).** నిర్మల్ జిల్లా కేంద్రంలోని ఆర్డీఓ కార్యాలయంలో కుక్కల దాడుల నుంచి ప్రజలకు రక్షణ కల్పించే అంశంపై సంబంధిత శాఖల అధికారులతో కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, జిల్లాలోని గ్రామీణ, పట్టణ ప్రాంతాల ప్రజలకు వీధి కుక్కల నుంచి రక్షణ కల్పించే దిశగా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. నిర్మల్, ఖానాపూర్, బైంసా మున్సిపాలిటీలలో వీధి కుక్కల వల్ల ప్రజలు తీవ్ర సమస్యలు ఎదుర్కుటున్నందున వాటి నియంత్రణకు మున్సిపల్, వైద్యశాఖ అధికారులు సమన్వయంతో పనిచేసి వాటి సమస్యను పరిష్కరించాలని ఆదేశించారు. వీధి కుక్కలను పట్టుకునే బృందాలను ఏర్పాటు చేసి, వాటిని పునరావాసకేంద్రాలకు తరలించి, జనాభా నియంత్రణకు శస్త్రచికిత్సలు నిర్వహించాలని, అనంతరం వాటిని జనావాసాలకు దూరంగా రిజర్వు ఫారెస్ట్ లలో విడిచిపెట్టాలని సూచించారు. వీధి కుక్కల పట్టివేతకు సంబంధించిన వివరాలను ఖచ్చితంగా నమోదు చేయాలని ఆదేశించారు. కుక్క కాట్లకు గురై ఆసుపత్రులకు వచ్చే బాధితులకు వ్యాక్సిన్లు వేసి, మెరుగైన చికిత్సలను అందించాలని అన్నారు. అన్ని



ప్రభుత్వ ఆసుపత్రులలో సంబంధిత వ్యాక్సిన్ లను సరిపడినన్ని అందుబాటులో ఉంచాలన్నారు. ప్రజలెవరు వీధి కుక్కల జోలికి వెళ్లకుండా ఉండాలని సూచించారు. వేసవికాలం సమీపిస్తున్నందున నీరు దొరకక కుక్కలు మరింత ఆగ్రహంతో ఉంటాయని, వాటికి పలు ప్రదేశాలలో త్రాగునీరు సౌకర్యం ఏర్పాటు చేయాలన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్ లు, ఈఈ పిఆర్ టి.శంకరయ్య, పశుసంవర్ధక అధికారి బాలిక్ అహ్మద్, నిర్మల్ మున్సిపాలిటీ డిఈ హరిభువన్, శానిటరీ ఇన్స్ పెక్టర్ దేవిదాస్, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గ్యాంగ్‌లో రానూ అన్నాడు.. అందుకే చంపేశారు

**సంచలనాత్మక హత్యకేసును 6 గంటల్లో చేదించిన ఆదిలాబాద్ పోలీసులు**

**గ్యాంగ్ లు, అసాంఘిక కార్యక లా పాలకు ఒప్పుకోని యువ కుని హత్య**

**ముగ్గురు హంతకుల అరెస్ట్**

**కత్తి, మూడు సెల్ ఫోన్లు, ఒక ద్విచక్ర వాహనం స్వాధీనం**

**ఆదిలాబాద్ డిఎస్పి ఎల్. జీవ న్ రెడ్డి**

**ఆదిలాబాద్ బ్యూరో ఫిబ్రవరి 25, (ప్రజా జ్యోతి)** గ్యాంగ్ లో రానూ అన్నాడు... తమతో కలిసి నేరాల్లో పాలు పంచుకోనూ అన్నాడు..... దీం తో ఆ గ్యాంగ్ కు కోపం వచ్చిం ది ఇంకేముంది ఆ యువకుడి ని కడ తేర్చారు. ఆ యువకుడి ని కడతేర్చిన ఆరు గంటల్లో నే పోలీసులు సవాల్ గా స్వీకరిం చి ఆ కేసును చేధించారు. హం త కులను అరెస్టు చేశారు. ఆది లాబాద్ డిఎస్పీ ఎల్ జీవన్ రె డ్డి తెలిపిన ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. ఆదిలాబాద్ పట్టణానికి సంబంధించిన ము గ్గురు యువకులు జల్సాలకు అలవాటు పడి తిరుగుతూ అ సాంఘిక కార్యకలాపాలకు, నే రాలకు పాల్పడడం జరుగు తుందని, ఈ క్రమంలోని ఒక గ్యాంగ్ గా ఏర్పడి నేరాల ను చేయాలనే ఒక దురుద్దేశం తో జిల్లా కేంద్రంలోని కాంతి నగర్ కు చెందిన డ్రైవర్ గా పని చే స్తున్న కొమ్మ వార్ రవి తేజ ను తమతో కలిసి తిరుగుతూ త మ కార్యకలాపాలలో పాలు పంచుకోవాలని ప్రేరే పించ డం తో అతను నిరాకరించడంతో సోమవారం రాత్రి హత్య చేసి పారిపోయారని ఆదిలాబాద్ డి ఎస్పి ఎల్ జీవన్ రెడ్డి వివరిం చారు. ఈ క్రమంలో బాధితుడు కొమ్మ వారి రవితేజ భార్య ప్రవ ళిక ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఆదిలాబాద్ రెండో పట్టణ పో లీస్ స్టేషన్ లో కేసునమోదు చే సి దర్యాప్తు జరిపిన పోలీసులు ఎట్టకేలకు కేవలం హత్య జరి గిన ఆరు గంటలలోనే హంత కులను పెట్టుకున్నారు. నేరస్తు లు ఆదిలాబాద్ లోని మ హాలక్ష్మి వాడకు చెందిన గోవిందు కా ర్తిక్, ఇందిరానగర్ కు చెందిన చెల్కల ప్రణీత్, దేవులసాయి కిరణ్ లను అరెస్టు చేసినట్లు తెలిపారు.ఈ ముగ్గురు గత రా త్రి మద్యం సేవించి మద్యం మ త్తులో పని ముగించుకుని ఇం టికి తిరిగి వెళుతున్న కొమ్మ వార్ రవితేజను దారి మధ్యలో అడ్డగించి తమతో గ్యాంగులో తిరగాలని ప్రేరేపించడం తో అ తను



నిరాకరించాడు. దీంతో వీరి మధ్య గొడవ జరిగింది. అ యితే ఈ ముగ్గురు రవితేజ ను అతి దారుణంగా కొట్టారు. అ నంతరం సిద్ధు, సాయిలు కలిసి రవితేజను పట్టుకోగా గోల్డెన్ కార్తీక్ అనే వ్యక్తి అతనిని ఏడు సార్లు మెడ భాగంలో కత్తితో పొడిచి హత్య చేశాడని తెలి పారు. ఇదివరకే జిల్లాలో వీరిద్ద రూ బాధితుడు రవి తేజాతో ప లు కేసుల్లో నిందితులుగా ఉ న్న విషయాన్ని తెలిపారు. మొ త్తంగా ఆరు గంటల వ్యవ ధిలో నే ఆదిలాబాద్ రెండవ పట్టణ పోలీసులు కేసును చేదించి నిం దితులను అరెస్టు చేసి వారి వ ద్ద నుండి హత్యకు ఉపయోగిం చిన కత్తిని (బటన్ నైఫ్), ము గ్గురి వద్ద నుండి 3 మొబైల్ ఫో న్లను, వినియోగించిన స్కూటీ ద్విచక్ర వాహనాన్ని స్వాధీనం చేసుకోవడం జరిగిందని తెలి పారు. జల్సాలకు పాటుపడు తూ భవిష్యత్తులో మరింత ఘోరమైన నేరాలను చేయాల నే దురుద్దేశంతో ఒక గ్యాంగ్ గా ఏర్పడి నేరాలకు పాల్పడే వారి ఉద్దేశం సరైనది కాదని, వారిపై ఆదిలాబాద్ రెండవ పట్టణ పో లీస్ స్టేషన్లో క్రైమ్ నెంబర్ 72/ 2025 తో సెక్షన్ 103 (1),%తీ/ష% 3(5) బిఎన్ఎస్ తో కేసు నమో దు చేసి నట్లు తెలియజేశారు. గతంలో కూడా వారు పలు నేరాలకు పాల్పడిన దృష్ట్యా వారి పై రౌడీ షీట్ ఓపెన్ చేసిన ట్లు తెలిపారు. కేసు చేదించడం లో కీలక పాత్ర పోషించిన ఆది లాబాద్ రెండవ పట్టణ సీఐ క రుణాకర్ రావు, సిబ్బంది, సిఐ లు,ఒకటో పట్టణ సీఐ సునీల్ కుమార్, సిసిఎస్ సీఐ చంద్ర శే ఖర్, జైనథ్ సిఐ సాయి నాథ్, సిబ్బందిని ఆదిలాబాద్ డిఎస్పి జీవన్ రెడ్డి ఈ సందర్భంగా అ భినందించారు.

# ఎంఎల్‌సి కోదండరాంకు పాలాభిషేకం



ఆర్ ఏం పి ల పాలాభిషేకం మంగళవారం.నాడు కోమ్రం భీమ్ జిల్లా కమిటీ అర్ ఎం పి గ్రామీణ అనుభవ వైద్యుల సంఘాల సమాఖ్య అధ్వర్యంలో %ఎశ్రీఎ% ఉద్యమనేత కోదండరామ్ కు ఘనంగా పాలాభిషేకం చేశారు. గ్రామీణ వైద్యులకు మద్దత్తుగా నిలిచిన పోరాట యోధునికి కృత జ్ఞతగా వారు ఇట్టి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సంధర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి చంద్రగిరి దాస్ మాట్లాడుతూ. ప్రతి గ్రామీణ వైద్యునికి గతంలో మాదిరిగానే ప్రస్తుతం శిక్షణ పరీక్షలు నిర్వహించి అర్హత కలిగిన వారికి ప్రభుత్వం గుర్తింపు కార్డులు ఇవ్వాలని కోరారు. దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖరరెడ్డి తీసుకువచ్చిన. జి.ఓ ను మాత్రమే అడుగుతున్నమని కొత్తగా ప్రభుత్వాన్ని ఏమి కోరడం.లేదు అని గత ప్రభుత్వం ఎన్నికల సమయంలో మేనిఫెస్టోలో పొందుపర్చి అధికారంలోకి రాగానే అర్ ఎం పి లను పక్కన పెట్టారని అందుకు వాళ్ళు చాలా నిరాశతో ఉండగా మరల కాంగ్రెస్ ప్రభుత్వం కూడా ఎన్నికల సమయంలో మేని ఫెస్టోలో పెట్టారు అప్పటినుండి ఇప్పటి వరకు. మళ్లీ (ఆర్ ఏం పి) ల ఉసెత్తడం లేదు అని ఆవేదన వ్యక్తం చేశారు. అది పోగ ప్రభుత్వం అధికారంలోకి రాగానే (అర్.ఎం. పి.ల) పైన ఐ ఎం ఎ దాడుల నిర్వహిస్తూ నకిలీ లు దొంగలు అంటూ ఆవమానపరుస్తున్నారు. మా కుటుంబాలను వీధిపాలు చేశారు. ఈ రాష్ట్రంలో గుడి బడి లేని ఊరు ఉన్నదేమో కానీ ఆర్ ఏం పి లేని ఊరు లేదని ఈ సంధర్భంగా వారుఅన్నారు. కార్పొరేట్ ఆసుపత్రుల్లో భీద ప్రజలు బిల్లులు కట్టలేని స్థితిలో ఉన్నారని ఎంతో కొంత ఊరిలో ఆర్ ఏం పి దగ్గర ప్రథమ చికిత్స చేయించుకొని కాలం వెల్లదీస్తున్నారు. ఈ (రైడింగ్లు) తనిఖీలు కేవలం కార్పొరేట్ ఆసుపత్రుల వాలు చేసే దుశ్చర్యయే నని అమాయక ఆర్ ఏం పి ల మీద లేనిపోని కేసులు నమోదు చేసి కొందరి మరణానికి కారకులయ్యారు. అటువంటి వారి మీద ప్రభుత్వం క్రిమినల్ కేసులు నమోదు చేసి రోడ్డున పడ్డ కుటుంబాలకు న్యాయం చేయాలని కోరారు. స్థానిక సంస్థల ఎన్నికల కంటే ముందే మాకు ఒక దృఢమైన హామీ సి.ఎం రేవంత్ రెడ్డి ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ నేల 18 తేదిన హైదరాబాలోని ఇందిరా పార్క్ వద్ద ఆర్ ఏం పి మహా సభ విజయవంతమైందని రాష్ట్ర అధ్యక్షులు చొప్పరి శంకర్ పిలుపు మేరకు మేము సైతం. అట్టి మహా సభలో పాల్గొని రాష్ట్ర అధ్యక్షులకు మద్ద త్తు పలికామని ఐక్య వేదిక ఆధ్వర్యంలో ఏం ఎల్ సి కోదండరాం పాల్గొని పీసీసీ మహేష్ గౌడ్ ఏం ఎల్ సి ప్రభుత్వం తరుపున మహా సభలో పాల్గొని స్పష్టమైన మాటలు చెప్పారని సిఎం రేవంత్ రెడ్డి తో ఆర్ ఏం పి ల విషయాలు చర్చించి మీకు సరైన న్యాయం చేస్తామని అన్నారని తెలిపారు. మీ పరిధిలో మాత్రమే వైద్యం చేస్తే ఎలాంటి ఇబ్బందులు ఉండవని పరిధి దాటి వైద్యం చేస్తే చట్టం ఎంతటివారినైనా వదలదని తన పని తాను చేస్తుందని అన్నారు. ఎక్కడో ఒకరు ఇద్దరు తెలిసి తెలియనివైద్యం వల్ల తీరని అనర్థాలు జరుగుతున్నాయన్నారు. కానీ అందరినీ తప్పుబట్టడం సరి కాదని అన్నారు. అలా చూస్తే కార్పోరేట్ ఆసుపత్రుల్లో కూడా క్వాలిఫైడ్ వైద్యులు కూడా అమాయక ప్రజల ప్రాణాలు తీసిన సందర్భాలు చాలా ఉన్నాయని గుర్తు చేశారు. అటువంటి వారిపై చట్టరీత్య చర్యలు తీసుకోవాలని అన్నారు. క్వాలిఫైడ్ వైద్యులు కూడా గతంలో ఆర్ ఏం పి వద్ద వైద్యం చేయించుకున్నవారే అది మర్చిపోయి ఇప్పుడు అవాక్కులు చేవాక్కులు పెళు తున్నారని గుర్తు చేశారు. మీ వద్ద నేర్చుకున్న వైద్యమే మేము చేసేది అది నకిలీ అని మాకేం తెలుసు మీరు మా గురువులు మీరు మాకు నకిలీ వైద్యం నేర్పిస్తే మీరు కూడా నకిలీ వైద్యుల వరుసలోనే ఉంటారని వారికి గుర్తు చేశారు. మాకు శిక్షణ ఇచ్చేందుకు ఒక కమిటీ వేసినపుడు అందులు చాలా అనుభవం ఉన్న వైద్యులు కూడా ఉన్నారని మకొరకు పుస్తకాలు తయారు చేశారని మీరు రాసిన పుస్తకాలను మీరు తప్పు పట్టడం ఎంతవరకు సమంజసం అని అన్నారు. వెంటనే ప్రభుత్వం ఆర్ ఏం పి లకు శిక్షణ ఇస్తామని హామీ ఇవ్వాలని , గౌరవ అధ్యక్షులు లక్ష్మణ్, చంద్రగిరి శ్రీనివాస్, సన్యాల్,అర్జున్, గోపాల స్వామి, ఉమేష్, మండల నాయకులు ఎమ్మాజీ, అజ్జు రఘునాథ్, అదే లక్ష్మణ్, శంకర్, సంతోష్, షాకీర్, పరమేశ్వర్,అనిల్ మండల్, అశోక్ సర్కార్,సుజిత్, గురుపాద తదితరులు పాల్గొన్నారు.





# పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం

**బెల్లంపల్లి, ఫిబ్రవరి 25(ప్రజాజ్యోతి) మంచిర్యాల జిల్లాబీ తాండూర్ మండలంలో అచ్చలాపూర్ గ్రామంలో బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు నౌనూరి సుధీర్ గౌడ్ ఆధ్వర్యంలో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం నిర్వహించడం జరిగింది పట్టభద్రులను అందరిని కలిసి ఈసారి బిజెపి అభ్యర్థి చిన్నమైల్ అంజిరెడ్డి కి ఓటు వేసి మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని చెప్పి బాలెట్ పేపర్ మీద ఒకటి నంబర్ రాయాలని కోరడం జరిగింది... ఈ కార్యక్రమంలో భాగంగా బీజేవైఎం మండల ప్రధాన కార్యదర్శి అడ్వాల సతీష్, కొండు రవి, శ్రీపతి అనిల్, పొట్లపల్లి హరీష్, కుంచ గణేష్, దేవ నరేష్, చిద్రాల ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.**



## రంజాన్ పండుగను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలి

### జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే

**అసిఫాబాద్ ప్రతినిధి ఫిబ్రవరి 26 (ప్రజా జ్యోతి)** రంజాన్ పండుగను ప్రశాంత వాతావరణంలో సామరస్యంగా జరుపుకోవాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భావన సమావేశ మందిరంలో అదనపు ఎస్. పి. ప్రభాకర్ రావు, ఆసిఫాబాద్ రాజస్వ మండల అధికారి లోకేశ్వర్ రావు లతో కలిసి మండలాల తహసిల్దార్లు, విద్యుత్, మిషన్ భగీరథ అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, ముస్లిం మత పెద్దలు, మస్జిద్ కమిటీ సభ్యులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పవిత్రమైన రంజాన్ మాసమును ప్రశాంత వాతావరణంలో అందరూ పవిత్రంగా జరుపుకోవాలని అన్నారు. జిల్లాలో ప్రతి మస్జిద్ దగ్గర పారిశు ధ్య పనులు చేపట్టాలని, ఎప్పటికప్పుడు మున్సిపాలిటీ, గ్రామపంచాయతీ సిబ్బంది శుభ్రత పనులు చేపట్టాలని, మురుగు కాలువలలో బ్లీచింగ్ పౌడర్ పిచికారి చేయాలని తెలిపారు. ప్రార్థన సమయంలో విద్యుత్ సరఫరాకు ఎలాంటి అంతరాయం లేకుండా చూడాలని, ట్రాఫిక్ జామ్ సమస్య లేకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని తెలిపారు. త్రాగునీటికి ఇబ్బందులు లేకుండా అవసరమైన ఏర్పాట్లు చేయాలని, మస్జిద్ ల వద్ద ప్రార్థన సమయంలో పోలీసు బందోబస్తు చర్యలు చేపట్టాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి రమాదేవి, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి దత్తారాం, విద్యుత్ శాఖ ఎస్ఈ శేష రావు, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి సీతారాం, మున్సిపల్ కమిషనర్లు భుజంగరావు, అంజయ్య, తాసిల్దార్ రోహిత్ కుమార్, ముస్లిం మత పెద్దలు సయ్యద్ ఫాయజ్ సెట్, మస్జిద్ కమిటీ ప్రతినిధులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## శివరాత్రి మహోత్సవాలకు సిఐ ఎస్ఐలకు ఆహ్వానం

### నేటి నుండి పట్నాపూర్ లో మహాశివరాత్రి వేడుకలు

**జైనూర్, ఫిబ్రవరి 25 (ప్రజా జ్యోతి)** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా జై నూర్ మండలంలోని పట్నాపూర్ గ్రామంలో గల శ్రీ శ్రీ సద్గురు పులాజి బాబా సిద్దేశ్వర సంస్థన్ లో రెండు రోజులపాటు జరిగే మహాశివరాత్రి ఉత్సవాలకు హాజరుకావాలని శాంతి భద్రతల చర్యలు తీసుకోవాలని కోరుతూ మంగళవారం సాయంత్రం సిద్దేశ్వర సంస్థాన్ అధ్యక్షులు ఇంగిలే కేశవ్ దాదా, కార్యదర్శి ధుక్రే సుభాష్ జై నూర్ సీఐ రమేష్ ఎస్ఐ సాగర్ లకు కలిసి వినతి పత్రం ఇచ్చారు. బుధవారం ప్రారంభమయ్యే మహాశివరాత్రి వేడుకలకు తెలంగాణ మహారాష్ట్ర నుండి వందలాదిమంది శ్రీ శ్రీ శ్రీ సద్గురు పులాజి బాబా భక్తులు వేడుకల్లో పాల్గొంటారని, ఈ వేడుకల్లో ప్రజాప్రతినిధులు, ప్రముఖులు భక్తులు అధిక సంఖ్యలో వస్తారని వారు సిఐ,ఎస్ఐ లకు తెలిపారు. పోలీస్ శాఖ అధికారులు పోలీసులు హాజరుకావాలని వారు కోరారు. వారి వెంట కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# ప్రశాంతమైన వాతావరణంలో ఎన్నికల నిర్వహణే ప్రధాన లక్ష్యం

## మంచిర్యాల డీసీపీ భాస్కర్





**బెల్లంపల్లి, ఫిబ్రవరి 25(ప్రజాజ్యోతి)** రామగుండం పోలీస్ కమీషనర్ శ్రీ ఎం. శ్రీనివాస్ ఐపీఎస్., (ఐజి) ఆదేశాల మేరకు ఏమ్మెల్సీ పట్టభద్రుల, ఉపాధ్యాయ ఎన్నికలలో భాగంగా 27 వ తేదీన జరగనున్న పోలింగ్ సందర్భంగా బ్యాలెట్ ల తరలింపు, పోలింగ్ కేంద్రాల వద్ద మరియు తిరిగి స్ట్రాంగ్ రూమ్ కి చేరే వరకు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసు అధికారులు మరియు సిబ్బందితో సిసిసి నస్పూర్ లోని ఎ యస్ ఆర్ కన్వెన షన్ హాలు నందు ఇట్టి సమావేశాన్ని నిర్వహించారు. పోలింగ్ భూత్ల వద్ద, ఇతర డ్యూటీ లు , రూట్ మొబైల్స్ ఇంచార్జి అధికారులకు పలు సూచనలు, ఆదేశాలు చేశారు.ఈ సందర్భంగా డీసీపీ మాట్లాడుతూ.. ఎమ్మెల్సీ ఎన్నికలు ప్రశాంతంమైన వాతావరణంలో ఫ్రీ అండ్ ఫేర్ ఎన్నికల నిర్వహణే ప్రధాన లక్ష్యంగా అధికారులు సిబ్బంది ఎన్నికల విధుల నిర్వహించాలని డీసీపీ సూచించారు. ఎన్నికల నిర్వహణ పట్ల, చేయవలసిన విధుల పట్ల, మొబైల్ పార్టీల నందు, పోలింగ్ సమయం పట్ల వివిధ అంశాలతో కూడిన పూర్తి అవగాహనను సిబ్బందికి అందించడం జరిగింది. ఎన్నికల విధులలో సిబ్బంది ఎవ్వరూ కూడా అలసత్వం చూపరాదని, ఎన్నికల నిర్వహణ ప్రతిష్టాత్మకంగా తీసుకోవాలని సూచించారు. ఏ చిన్న సంఘటన జరిగడానికి ఆస్కారం ఉన్న వెంటనే ఉన్నతాధికారులకు తెలియజేయాలని సూచించారు. రూట్ మొబైలు అధికారులు డి ఆర్ సీ సెంటర్ నుండి బ్యాలెట్ లు తీసుకున్న నుండి పోలింగ్ స్టేషన్ కు వెళ్ళే వరకు, పోలింగ్ అనంతరం తిరిగి డి ఆర్ సీ సెంటర్ కు చేరేవరకు ఎట్టి పరిస్తితులల్లోనూ వదిలి వెళ్లరాదన్నారు. పోలింగ్ స్టేషన్ల వద్ద ప్రజలకు 100 మీటర్ల పరిధిలో గూమి కూడకుండా, ఓటర్ల క్రమబద్ధీకరణతో క్యూలైన్లను పాటిస్తూ ఓటు హక్కును వినియోగించుకునే విధంగా చూడాలని సూచించారు. ప్రతి ఒక్క సిబ్బంది వద్ద తాము నిర్వహించే పోలింగ్ స్టేషన్ పరిధిలో వచ్చే ఉన్నతాధికారుల మొబైల్ నెంబర్లను ముందుగానే తీసుకోవాలని సూచించారు. రూట్ మొబైల్స్ నందు సిబ్బంది రిసెప్షన్ సెంటర్ కు వచ్చేంతవరకు అప్రమత్తంగా ఉంటూ తమ విధులను పూర్తిగా నిర్వర్తించాలని సూచించారు. పోలింగ్ కేంద్రాల వద్ద విధులు నిర్వర్తించే అధికారులు చుట్టూ ఉన్న పరిసరాలను ఎప్పటికప్పుడు గమనిస్తూ ఉండాలని సూచించారు. ఏదైనా సమస్య ఉందని సమాచారం వచ్చిన వెంటనే దగ్గర లో ఉన్న రూట్ మొబైల్ సిబ్బంది స్పందించి సమస్య పరిష్కారం అయ్యేలా చూడాలి. సమస్యాత్మక వ్యక్తుల కదలికలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసుకొని ఎన్నికల నియమ నిబంధనల ప్రకారం చర్యలు చేపట్టాలని తెలిపారు.ఈ సమావేశంలో మంచిర్యాల ఏసీపీ ఆర్. ప్రకాష్, మంచిర్యాల రూరల్ సీఐ అశోక్, సీఐ లు, ఎస్ఐ లు, సిబ్బంది పాల్గొన్నారు.

# అంగన్వాడీలకు ఎర్రజెండా అండగా ఉంటుంది

## కలవేన శంకర్, సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కార్యవర్గ సభ్యుడు




**ప్రజాజ్యోతి ఫిబ్రవరి 25(చెన్నూరు)** అంగన్వాడీలకు ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చే వరకు ఎర్రజెండా పార్టీ అంగన్వాడీల పక్షాన నిలిచి ప్రభుత్వంతో పోరాడుతుందని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కార్యవర్గ సభ్యుడు కలవేన శంకర్ ఏఐటీయూసీ ఆధ్వర్యంలో చెన్నూరు పట్టణంలోని తాపీ భవన నిర్మాణ సంఘ కార్యాలయంలో అంగన్వాడి టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ముఖ్య సమావేశంలో పాల్గొని మాట్లాడారు. అంగన్వాడి టీచర్లకు మరియు హెల్పర్లకు కనీస వేతనాలు చెల్లించాలని, మినీ టీచర్లకు మెనూ వేతనాలు రావడం లేదని, వాటిని వెంటనే ప్రభుత్వం చెల్లించాలని, గత ఆరు నెలల క్రితం రిటైర్డ్ అయిన టీచర్లు మరి ఆయాలకు రిటైర్మెంట్ బెనిఫిట్ కింద టీచర్లకు 2లక్షల రూపాయలు, ఆయాలకు 1లక్ష రూపాయలు ప్రభుత్వం వెంటనే చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. గత ప్రభుత్వం అంగన్వాడీలకు ఇచ్చిన ఫోన్లు పనిచేయని నేపథ్యంలో ట్యాబ్స్ వచ్చేవరకు టీచర్ల మీద ఒత్తిడి తీసుకురావద్దని ఆయన కోరారు. రిటైర్డ్ అయిన వారికి రిటైర్మెంట్ బెనిఫిట్, పెన్షన్ తొందరగా వచ్చే విధంగా ప్రభుత్వం కార్యాచరణ ఏర్పాటు చేయాలని, ఖాళీగా ఉన్న టీచర్ మరియు ఆయాల పోస్టులను వెంటనే భర్తీ చేయాలని, అర్హులైన టీచర్లకు సూపర్వైజర్ టెస్ట్ నిర్వహించి ప్రమోషన్లు ఇవ్వాలని, ప్రతినెల 1వ తేదీన వేతనాలు చెల్లించాలని, సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు కనుగుణంగా టీచర్ కు 26 వేల రూపాయలు, ఆయాకు 18 వేల రూపాయల వేతనాలు ఇవ్వాలని, పెండింగ్ లో ఉన్న ఆరోగ్యలక్ష్మి బిల్లులు, ఈవెంట్ బిల్లులు, గ్యాస్ బిల్లులు, టీఏ, డీఏ మరియు ఇంటి అద్దెలు ఎప్పటికప్పుడు చెల్లించాలని, ఇప్పటికే పని చేస్తున్న ఆయాలకు వయస్సుతో నిబంధన లేకుండా ప్రమోషన్లు కల్పించాలని శంకర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అనంతరం ఏఐటీయూసీలో చేరుతున్న పలువురు అంగన్వాడి టీచర్లు మరియు హెల్పర్లకు కండువాలు కప్పి సంఘంలోకి సాధరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మణ్, మేకల దాసు, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఖలిందర్ ఆలీ ఖాన్, రేగుంట చంద్రశేఖర్, నెన్నెల సమ్మయ్య, బడికల మధునయ్య, తోకల సరస్వతి, భూపతి రమ, తిరుమల, బోల్లం లక్ష్మి, దాసరి లక్ష్మి, నూక విజయ, నాయిని రాజేశ్వరి, పాల్గొన్నారు.

# బీజేపీ అభ్యర్థులకే మొదటి ప్రాధాన్యతనివ్వండి

## బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి దుర్గం అశోక్



**ప్రజాజ్యోతి ఫిబ్రవరి 25(చెన్నూర్)** ఈ నెల 27న జరగబోయే గ్రాడ్యుయేట్ టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థులకే మొదటి ప్రాధాన్యతనివ్వాలని మంచిర్యాల జిల్లా బీజేపీ ప్రధాన కార్యదర్శి దుర్గం అశోక్ జైపూర్ మండల అధ్యక్షుడు దూట రాజ్ కుమార్ తో కలిసి జైపూర్ మండల కేంద్రంలో గడప గడపకు తిరుగుతూ ఓటర్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ దేశంలోనే క్రమశిక్షణ గల పార్టీ అని, క్రమశిక్షణతో కష్టపడే ప్రతి భారతీయ జనతా పార్టీ కార్యకర్తలకు గౌరవం ఉంటుందని అన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో అదిలాబాద్ కరీంనగర్ మెదక్ నిజామాబాద్ నాలుగు ఉమ్మడి జిల్లాల బిజెపి టీచర్స్ ఎమ్మెల్సీ కొమురయ్యను గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అంజిరెడ్డిని అధిక మెజార్టీతో గెలిపించే బాధ్యత వివిధ గ్రామాల బూత్ కమిటీ సభ్యులు పచ్చీస్ ప్రభారీలు తీసుకోవాలని సూచించారు. దూటా రాజ్ కుమార్ ఆధ్వర్యంలో భారతీయ జనతా పార్టీలో శివారం పెగడపల్లికి సంబంధించిన కొద్ది మంది యువకులు పార్టీలో చేరినారు. రానున్న రోజుల్లో భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్రంలో అధికారం చేపడుతుందని. కాంగ్రెస్ ప్రభుత్వం పై 14 నెలలోనే వ్యతిరేకత శరవేగంగా వ్యాపించిందని సూచించారు. మండలంలో భారతీయ జనతా పార్టీ బలోపేతం చేయడానికి మండల అధ్యక్షుడు దూట రాజ్ కుమార్ విశేష కృషి చేస్తున్నాడని అభినందించారు. మండలంలో బూత్ కమిటీ మండల గ్రామ నాయకులతో కలిసి ప్రచారం నిర్వహించి తప్పకుండా గ్రాడ్యుయేట్ ఓటర్లనుకు కలిసి పార్టీ గెలుపే లక్ష్యంగా కృషి చేయాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ నియోజకవర్గం ఇన్చార్జి మహేష్, అసెంబ్లీ కన్వీనర్ తిరుపతి పలువురు బీజేపీ నాయకులు పాల్గొన్నారు.



# యోగాతో సంపూర్ణ ఆరోగ్యం

**బెల్లంపల్లి, ఫిబ్రవరి 25(ప్రజాజ్యోతి)** మంచిర్యాల జిల్లాబీ బెల్లంపల్లి నియోజకవర్గంలో తాండూర్ మండలంలో ప్రతిరోజు యోగా చేయడం వలన మనలోని శరీర అవయవాలను ఎంతో సంపూర్ణంగా పనిచేస్తూ ఆరోగ్యంగా ఉంటామని యోగ గురువు ఉమా రాణి అన్నారు. సింగరేణి సేవా సమితి ఆధ్వర్యంలో మాదారం టౌన్షిప్ నుండి సి ఈ ఆర్ క్లబ్లో ఏర్పాటుచేసిన ఉచిత యోగ శిక్షణ తరగతులను కార్మిక కుటుంబాల మహిళలు సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరా.రు ప్రతిరోజు ఒక గంట సేపు యోగా చేయడం వల్ల ఎన్నో రకాల వ్యాధులను నయం చేసుకోవచ్చని మానసిక ప్రశాంతత కోసం ధ్యానం తప్పనిసరి చేయాలన్నారు .సింగరేణి యాజమాన్యం కార్మిక కుటుంబాల సంక్షేమం కోసం ఎన్నో చేస్తుందని అందులో భాగంగా యోగా శిక్షణ తరగతులను ఏర్పాటు చేసినందున మీరందరూ ప్రతిరోజు వచ్చి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.



# శివరాత్రి విశిష్టత ఏమిటి?

## ఆ రోజు ఉపవాసం ఎందుకుంటారు.. జాగారం ఎందుకు చేస్తారు

**రామకృష్ణాపూర్, ఫిబ్రవరి 25 (ప్రజాజ్యోతి):** శివరాత్రి పర్వదినాన ప్రముఖ శైవ క్షేత్రాలన్నీ శివ నామ స్మరణతో మారుమోగిపోతాయి. శివారాధనలో లింగరూపంలో పూజిస్తారు. ప్రతి లింగంలోనూ శివుని జ్యోతి స్వరూపం వెలుగుతుందని నమ్మకం. వీటిలో ద్వాదశ జ్యోతిర్లింగాలు ప్రధానమైనవి. మహాశివరాత్రి పర్వదినాన శివాలయాల్లో భక్తుల రద్దీ కనిపిస్తుంది. అభిషేకాలు , పూజలతో పరమశివుని ఆరాధిస్తారు. దేశంలోని ద్వాదశ జ్యోతిర్లింగాలలో ఈ విశిష్ట దినాన రోజంతా ప్రత్యేక పూజలు జరుపుతారు. రాత్రి కూడా దేవాలయాలు తెరిచే ఉంటాయి. పూజలు , భజనలతో శివనామం మారుమోగుతుంటుంది. ఈ పర్వదినాన లింగాష్టకం, శివ పంచాక్షరి జపిస్తారు. దీపారాధన చేసి భక్తి ప్రపత్తులతో రుద్రాభిషేకం చేస్తారు. శివపార్వతుల కల్యాణం చేస్తారు. రోజంతా పరమేశ్వరుని ప్రార్థనలతో చింతనలో గడిపి రాత్రి జాగారం చేస్తారు. శివరాత్రి పర్వదినానికి ఉపవాసం, జాగారం ముఖ్యం.



### జాగారం ఎవరు, ఎప్పుడు ప్రారంభించారు?

అమృతం కోసం దేవదానవులు క్షీరసాగర మథనం చేశారు. అప్పుడు అమృతం కంటే ముందు హాలాహలం పుట్టింది. హాలాహలాన్ని అలాగే విడిచిపెట్టేస్తే అది ముల్లోకాలనూ దహించేసే ప్రమాదం ఉండటంతో దేవదానవులందరూ భయాందోళన చెందారు. హాలాహలం బారి నుంచి లోకాలను రక్షించాలంటూ మహాదేవుడైన శంకరుడిని శరణు వేడారు. లోక రక్షణ కోసం ఆ గరళాన్ని తానే మింగి , గొంతులో బంధించి అలా గరళకంఠుడయ్యాడు. హాలాహల ప్రభావానికి శివుడి కంఠం కమిలి , నీలంగా మారడంతో నీలకంఠుడిగా పేరుపొందాడు. గరళాన్ని గొంతులో బంధించడం వల్ల అది శివునిలో విపరీతమైన తాపాన్ని పుట్టించసాగింది.



ఆ తాపాన్ని తగ్గించుకోవడానికి క్షీరసాగర మథనంలో పుట్టిన చంద్రుడిని తలపై ఉంచుకున్నాడు. నిరంతర తాపోపశమనం కోసం గంగను కూడా నెత్తిన పెట్టుకున్నాడు. అయినా శివుడిని హాలాహల తాపం ఇబ్బంది పెడుతూనే ఉంటుందట. అందుకే భక్తులు నిత్యం శివలింగానికి అభిషేకం చేస్తూ ఉంటారు. హాలాహలం మింగినప్పుడు దాని ప్రభావానికి శివుడు మూర్ఛిల్లాడట. ఆందోళన చెందిన దేవతలు శివుడికి మెలకువ వచ్చేంత వరకు జాగారం చేశారట. అందుకే ఏటా మాఘ బహుళ చతుర్దశి నాడు వచ్చే మహాశివరాత్రి రోజున భక్తులు ఉపవాసం చేసి, జాగారం ఉంటారు. జాగారం ఉన్న సమయంలో శివనామ సంకీర్తనతోనూ , జప ధ్యానాలతోనూ కాలక్షేపం చేస్తారు. ఇదంతా మహాశివరాత్రి పర్వదినానికి గల పౌరాణిక నేపథ్యం. నిజానికి శివారాధన పురాణాలకు ముందు నుంచే ఉనికిలో ఉంది. క్రీస్తుపూర్వం 3వేల ఏళ్ల నాడే సింధులోయ నాగరికత విలసిల్లిన కాలంలో శివుడిని పశుపతిగా ఆరాధించేవారు.

### శివుడి అభిషేకం యొక్క గొప్పతనం

శివరాత్రి సందర్భంగా శివుని రుద్రాభిషేకం చాలా శక్తివంతమైనది. ఈ విశ్వంలో శివాభిషేకంతో సాధించలేనిది ఏదీ లేదు. దీనిని రుద్ర నమక చమకంతో చేస్తారు. జ్ఞానం, ఆరోగ్యం, సంపదకు మూలం శివుడే. మనిషి సమస్యలన్నీ కూడా శివాభిషేకం ద్వారా పరిష్కరించబడతాయి. మానవుల కోరికలు అన్నీ కూడా శివాభిషేకంతో సాధించబడతాయి. శివాభిషేకంతో మొత్తం ఈ విశ్వం చల్లబడుతుంది. అందుకే శివ లింగం ఎండిపోకుండా ఎప్పుడూ చుక్క చుక్కగా నీళ్ళు పడేలా ఉంచుతారు. శివుడు తనంతట తానుగా కోపం తెచ్చుకోడు. ఆయన ఎప్పుడూ తనలో తాను రమిస్తూ ఉంటాడు. పార్వతీదేవి శివుడిని రుద్రునిగా మారుస్తుంది. రుద్రుడిని శివునిగా మారుస్తుంది. శివపార్వతులు ఈ విశ్వానికి తల్లిదండ్రులు అని భావిస్తాము.



## అంగరంగ వైభవంగా ఫ్యామిలీ బ్లూమ్ ప్రోగ్రాం

**కాగజ్ నగర్ టౌన్, ఫిబ్రవరి 25 (ప్రజా జ్యోతి):** కాగజ్ నగర్ పట్టణంలో ని శ్రీ చైతన్య పాఠశాలలో స్మార్ట్ లివింగ్ ప్రోగ్రాం లో భాగంగా ఫ్యామిలీ బ్లూమ్స్ అనే అంశంపై అంగరంగ వైభవంగా పాఠశాల విద్యార్థులతో వారి తల్లిదండ్రుల పాదపూజ కార్యక్రమాన్ని జరిపి తల్లిదండ్రుల ఆశీర్వాదాలు తీసుకున్నారు ఈ సందర్భంగా ఫ్యామిలీ బ్లూమ్స్ అనే కార్యక్రమం భారతదేశము యొక్క ఔన్నత్యాన్ని మరియు సంస్కృతి సంప్రదాయాలను ప్రతిబింబించేలా శ్రీ చైతన్య యాజమాన్యం ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం చాలా ఆనందంగా ఉందని తద్వారా కుటుంబంలోని నైతిక విలువలు మరియు అనుబంధాలను ధ్రువపరచడానికి అవకాశం ఉందన్నారు ఈ విధంగా విద్యార్థులకు చిన్నతనం నుండి నైతిక విలువలను నేర్పడం ద్వారా మంచి సామాజిక పరిమితి కలిగి ఉండి చక్కటి భవిష్యత్తు ఏర్పాటు అవుతుందని కొనియాడారు ఈ కార్యక్రమంలో శ్రీ చైతన్య పాఠశాల ఏజీఎం అరవింద్ రెడ్డి,కోఆర్డినేటర్ నాగరాజు, పాఠశాల ప్రిన్సిపల్ రాధా రష్మీ జయన్, మరియు అకాడమిక్ డీన్ శ్రీనివాస్ గౌడ్, విద్యార్థులతల్లిదండ్రులు పాల్గొన్నారు.



## ఖాన్ ఖా ఏ సుఫీయా కమిటీ ఆద్వర్యంలో ఘనంగా సమీ ఖాద్రీ జన్మదిన వేడుకలు

**బెల్లంపల్లి, ఫిబ్రవరి 25(ప్రజాజ్యోతి)** మంచిర్యాల జిల్లా బీతాండూర్ మండలం రేపల్లేవాడ ఖాన్ ఖా ఏ సుఫియా కమిటీ అధ్యక్షుడు మరియు దర్బార్ పూజారి సమీ ఖాద్రీ జన్మదినం సందర్భంగా కమిటీ సభ్యులు ఘనంగా జన్మదిన వేడుకలు జరిపించారు. ముందుగా శాలువాతో సత్కరించి కేక్ కటింగ్ చేయించి అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సూఫీ సమీ ఖాద్రీ మాట్లాడుతూ కమిటీ సభ్యులకు మరియు సోదరీ సోదరీమణులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసారు. దర్బార్ వద్ద వేడుకలు జరుపుకోవడం చాల ఆనందంగా ఉంది అని తెలియజేసారు. ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని ప్రార్థన చేసారు. ఈ కార్యక్రమం లో కమిటీ సభ్యులు వైస్ ప్రెసిడెంట్ అభు సాద్, జనరల్ సెక్రటరీ ఏం ఏ రావూఫ్ మరియు ఫిరోజ్ , కోశాధికారి రషీద్, కమిటీ మెంబెర్స్ సలీం, అశ్రాఫ్ , రెహ్మాత్ ఖాన్, జావేద్ హుస్సేన్, సాబేర్ హుస్సేన్, రెహ్మాత్ ఖాన్ మరియు వివిధ పార్టీల నాయకులు,ప్రజలు పాల్గొన్నారు.

# పల్లెటూరులో కానరాని ఉచిత ప్రయాణం

## పట్టణాలకే పరిమితమా ప్రభుత్వ పథకం ?

**కొమరం భీం జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 25 ప్రజా జ్యోతి** ప్రభుత్వ పథకాలు పేద మధ్యతరగతి ప్రజల కు అందించడంలో అధికారుల ఆలస్తం గ్రామీణ పల్లె వాసులు పట్టణాలకు ప్రయాణం చేయాలంటే ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని ప్రయాణించాల్సిన పరిస్థితి పల్లెటూరుల రోడ్ల పరిస్థితి ధననీయం మట్టి రోడ్లు తప్ప మంచి రోడ్లు లేని దౌర్భాగ్య స్థితి పల్లె వెలుగు బస్ సర్వీసులు పట్టణాలకే పరిమితం అవుతున్న పల్లె వెలుగు బస్సులు పల్లెకు వెళ్ళని పరిస్థితి ప్రభుత్వ ఉచిత ప్రయాణం పేరుతో పట్టణాలకే పరిమితం అవుతున్న ప్రభుత్వ పథకం అందరికీ కాకుండా కొందరికే పరిమితమవుతున్న ప్రభుత్వ పథకం పల్లెటూరు గ్రామీణ ప్రాంతాల్లో నివసిస్తున్న ప్రజలు గ్రామాల నుండి మండలాలకు వెళ్లాలంటే సరైన రోడ్లు లేక ఇబ్బంది పడుతున్న ప్రజలు ప్రభుత్వం వెంటనే సరైన బిటి రోడ్లు మంజూరు చేసి ప్రభుత్వ పథకాలు పల్లెటూరు లో ప్రభుత్వ పథకం అమలయ్యే విధంగా చూడాల్సిన అవసరం ఎంతైనా ఉంది ప్రభుత్వం ఉచిత ప్రయాణ పేరుతో గొప్పలు చెప్పుకోవడమే తప్ప పల్లె గ్రామీణ వాసులకు బీటీ రోడ్లు మంజూరు చేయలేని స్థితి ప్రభుత్వం అందరికీ కాకుండా కొందరికి ప్రభుత్వ ఫలాలు అందిస్తున్న వైనం రాష్ట్ర ప్రభుత్వం పల్లె గ్రామీణ ప్రాంతాలకు పల్లె వెలుగు బస్సులు వెళ్లడానికి సరైన బీటీ రోడ్లు మంజూరు చేసి అందరికీ ప్రభుత్వ పథకం అందేలా చూడాల్సిన అవసరం ఎంతైనా ఉంది

